రైతుసంక్షేమానికి ప్రభుత్వం కృషి

రాష్ట్రఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

కొండూరులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

పెంట్లవెల్లి, నవంబర్ 13 : రైతుసంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం మండలంలోని కొండూరులో మహిళాసమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొను గోలు కేంద్రానికి తీసుకొచ్చిన ధాన్యాన్ని అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించకుండా నింబంధనల ప్రకారం కాంటవేసి ఎప్పటికప్పుడు మిల్లర్లకు తరలించాలన్నారు. కాగా రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించాలని మహి ళాసమాఖ్య సభ్యులకు, ఏపీఎం గౌస్‌కు సూచించారు. అనంతరం గ్రామ మాజీసర్పంచ్ గోపాల్‌నాయుడు సూచనమేరకు కొండూరు-శింగవరం గ్రామాల మధ్య వాగుపై వంతెన నిర్మాణం కోసం, కొండూరు-సంపత్‌రావుపల్లి మధ్య ప్రవహిస్తున్న వాగుపై వంతెన నిర్మాణానికి రైతులతో కలిసి పరిశీలించారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకు పోయి, వంతెనల నిర్మాణానికి చర్యలు తీసుకుం టానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గోపాల్‌నాయుడు, సత్యనారాయణరావు, కురుమయ్య, రవి, రవి గౌడ్, సత్యనారాయణ, ఎల్ల గౌడ్, నర్సింహ తదితరులు ఉన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

రికార్డులను పరిశీలిస్తున్నప డీఎస్పీ

కోడేరు, నవంబర్ 13 : మండలకేంద్రంలో పోలీస్‌స్టే షన్‌ను డీఎస్పీ బుర్రి శ్రీనివాస్ యాదవ్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. వార్షికతని ఖీలో భాగంగా కేసులవివరాలను తెలుసుకునేందుకు తనిఖీ చేసినట్లు తెలిసింది. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ.. శాంతిభద్రతలను కాపాడడంలో పోలీసులు ముందు వరుసలో ఉండాలని సూచించారు. వివిధ కారణాలతో పోలీసు స్టేషన్‌కు వచ్చిన ప్రజలతో స్నేహ పూర్వకంగా మెలగాలన్నారు. పోలీసులపట్ల ప్రజలకు నమ్మకం కలిగే విధంగా వ్యవహరించాలన్నారు. ప్రజల సమస్యలపై పోలీసులు స్పందించాలని సూచించారు. ఆయనతోపాటు ఎస్సై గోకారి సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వేఉద్యోగాల్లో అన్యాయం చేస్తే ఉద్యమిస్తాం

మాట్లాడుతున్న ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు

నాగర్‌కర్నూల్ టౌన్, నవంబర్ 13 : రైల్వేఉద్యోగాల భర్తీలో కేంద్ర ప్రభుత్వం చాలా ఏండ్ల నుంచి తెలుగు రాష్ట్రాల యువతకు తీవ్ర అన్యాయం చేస్తున్నదని ఏఐవైఎఫ్ జిల్లా అధ్య క్షుడు ఆంజనేయులు అన్నారు. జిల్లాకేంద్రంలోని లక్ష్మణచారి భవన్‌లో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో అత్యున్నత సర్వీసులైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎ ఫ్ ఎస్‌లాంటి ఉద్యోగాల భర్తీకే 13ప్రాంతీయ బాషల్లో రాత పరీక్షలు నిర్వహిస్తుంటే రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డుల ద్వారా భర్తీ చేసే ఉద్యోగాలకు మాత్రం కేవలం ఇంగ్లిష్, హిందీ బాషల్లోనే పరీక్షలు నిర్వహిస్తున్నారని, దీంతో ఉత్తరాది వారికే లభిస్తున్నాయని ఆరోపించారు. రైల్వేఉద్యోగాల్లో స్థిరపడాలన్న ఆశలు నెరవేరడం లేదన్నారు. సమావేశంలో మాజీ ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గోపిచారి, జిల్లా సహాయక కార్యదర్శి బాలపీరు, జిల్లా ఉపాధ్యక్షుడు శివకృష్ణ ఉన్నారు.

వార్షిక పరీక్షలే లక్ష్యంగా సిద్ధం చేయాలి

తాడూరు, నవంబర్ 13 : రానున్న వార్షిక పరీక్షలే లక్ష్యంగా విద్యార్థులను అన్ని విధాలుగా సంసిద్ధం చేయాలని జిల్లాఇంటర్ నోడల్‌అధికారి వెంకటరమణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్షిక పరీ క్షకు ప్రతివిద్యార్థి పరీ క్షు ఫీజును సకాలంలో చెల్లించుకుని పరీ క్షకు సిద్ధంగా ఉండాల్సిందిగా సూచించారు.

ఇంటర్ పరీక్షల ఫీజు చెల్లించాలి

నాగర్‌కర్నూల్ రూరల్, నవంబర్ 13 : జిల్లాలోని ఇంటర్ మొదటి, రెండో సంవత్సరంలో ఫెయిల్ అ యినా విద్యార్థులు వార్షిక పరీక్షలకు ఈనెల 26వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా జూనియర్ కళాశాలలో ఫీజు చెల్లించాలని ఇంటర్‌నోడల్ అధికారి వెంకటరమణ బుధవారం ప్రకటనలో తెలిపారు. రూ.100 అపరాధ రుసుముతో డి సెంబర్ 4వరకు, రూ.500 ఫైన్‌తో డిసెంబర్ 11వరకు రూ.1000 ఫైన్‌తో డిసెంబర్18 వరకు, రూ.2వేల ఫైన్‌తో డిసెంబర్ 27వరకు ఫీజు చెల్లించి పరీ క్షకు హాజరు కావొచ్చన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Marepally Village కి చెందిన Gaddameedi Lavanya W/o Gaddameedi Sudershan, aged 24 years, Occ: House wife R/o H.No.3-2, Marepally Village, Thimmajipet Mandal, Nagarkurnool Dist. **Applicant/ Borrower/Property holder,** Gaddameedi Sudershan S/o G. Jangaiah, aged 30 years, Occ: Business, R/o H.No.3-2, Marepally Village, Thimmajipet Mandal, Nagarkurnool Dist. **-Co-Applicant** నా కన్సంటో అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (2) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇల్లీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా కన్సంటో అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-2 వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY: All that the property of H.No.3-2 an extent 314.66Sq.Yards., situated at Marepally Village, Thimmajipet Mandal, Nagarkurnoool Dist., and **Bounded by: East:** Gram Panchayath Road, **West:** Open Place of Gaddameedi Chinna Ramulu, **North:** House of Yedira Masamma, **South:** CC Road.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

కల్వకుర్తి రూరల్, నవంబర్ 13: ఇంటర్ డిగ్రీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ కళాశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్‌లు ఇవ్వకపోవడంతో చాలా మంది విద్యార్థులు విద్యకు దూరమ వుతున్నారన్నారు. కార్యక్రమంలోతారాసింగ్, జమాలుద్దీన్, సాయిచరణ్, అఫ్రోజ్, చరణ్ భాగు ఉన్నారు.

గిరిజనులను వెంటనే విడుదల చేయాలి

- మాజీఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అరెస్టు సరికాదు : బీఆర్ఎస్ నాయకులు
- భూములను తీసుకోవడం సబబుకాదు
- లంబాడీహక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవినాయక్

సమావేశంలో మాట్లాడుతున్న గిరిజన సంఘం నాయకులు

నాగర్‌కర్నూల్, నవంబర్ 13 : వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని గిరిజనుల భూములను ఫార్మా కంపె నీ పేరుతో బలవంతంగా తీసుకునేందుకు యత్నిస్తున్న ప్రభుత్వ ప్రయత్నాలను వెనక్కి తీసుకోవాలని, అర్ధరాత్రి అరెస్టు చేసిన గిరిజనులను వెంటనే విడుదల చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవినాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన జి ల్లా అధ్యక్షుడు కిషన్‌నాయక్, ప్రధాన కార్యదర్శి స త్యంనాయక్, సీనియర్ నాయకులు మాన్యానాయక్, చిన్ని కృష్ణనాయక్‌తో కలిసి విడుదల చేసిన ప్రకటనలో తీవ్రంగా ప్రభుత్వంపై మండిపడ్డారు.

వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకపరిధిలోని దుద్యాల మండలం లగచర్ల, రోటిబండ తండా, పులిచెర్లకుంటతండా, గడ్డమీది తండా, మైసమ్మగడ్డ తండా, ఈదులకుంట తండా, హకీంపేట, పోలేపల్లి, ఈదులపల్లి తదితర గ్రామాలకు సంబంధించిన రైతుల భూములను ఫార్మా కంపెనీల పేరుతో బలవంతంగా లాక్కునే యత్నం సమంజసం కాదన్నారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్, కాడ అధికారి, తాసీల్దార్ జరిగిన సమావేశంలో అధికారులపై జరిగిన దాడిని లంబాడీ హక్కులపోరాట సమితి రాష్ట్రకమిటీ తీవ్రంగా ఖండించిందన్నారు. గిరిజన రైతులు, లంబాడీల పొట్ట కొట్టవద్దన్నారు. అధికారులపై జరిగిన దాడులు ప్రభుత్వ వైఫల్యమే కారణమని, ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తండాలపై దాడులు చేయించి వారి భూములను రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గంలో ఫార్మా కంపెనీలకు దారాదత్తం చేయడానికి సిద్ధంగా ఉన్నా, మా భూములు ఎవరికీ ఇవ్వమని గిరిజనులు వ్యతిరేకిస్తున్నారన్నారు. అరెస్టు చేసిన వారిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడుతామన్నారు.

పట్నం నరేందర్‌రెడ్డి అరెస్టు అనైతికం

వంగూరు, నవంబర్ 13 : లగచర్లలో అధికారులపై దాడి ఘటనలో మాజీఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అరెస్టు అనైతికమని బీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి గణేశ్‌రావు, మార్కెట్ వైస్‌చైర్మన్ మందా రాజేందర్‌రెడ్డి, మండల నేత అన్నారం లక్ష్మణ్ బుధవారం ఓ ప్రకటనలో పేరొన్నారు. ఫార్మాకంపెనీ ఏర్పాటుపేరుతో భూములను లాక్కుంటున్న సందర్భంగా అన్ని పార్టీలకు చెందిన కార్యకర్తలు, రైతులు ఆవేదనతో దాడిలో పాల్గొంటే కేవలం బీఆర్ఎస్ వారినే అరెస్టు చేసి భయభ్రాంతులకు గురి చేయడం సరి కాదన్నారు. బీఆర్ఎస్‌కు చెందిన మండల పార్టీ అధ్యక్షుడు సురేశ్ సైతం తన 7ఎకరాల పొలం కోల్పోవల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో తమ నాయకుడైన పట్నం నరేందర్‌రెడ్డికి ఫోన్ చేసి వుండవచ్చని అంతమాత్రాన ఆయనే దాడికి కారణం అని ప్రభుత్వం ఆయన్ని అరెస్టుచేయడం సరి కాదన్నారు. అధికారులపై దాడి నెపంతో ప్రభుత్వం రైతులను భయభ్రాంతులకు గురిచేసి బలవంతంగా భూములను లాక్కోవాలని చూస్తుందని విమర్శించారు. ఇప్పటి కైనా ప్రభుత్వానికి చిత్త శుద్ధి వుంటే వారిని ఒప్పించి నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

అరెస్టుచేసిన గిరిజనులను విడుదల చేయాలి

పెద్దకొత్తపల్లి, నవంబర్ 13 : వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గ పరి ధిలోని లగచర్ల, రోటిబండతండా, పుల్లిచర్లకుంటతండా, గడ్డమీది తండా, ఈదులకుంటతండా, హకీంపేట, పోలేపల్లిలో అమాయక గిరిజన రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అర్ధరాత్రి అరెస్టు చేసిందని వారిని వెంటనే విడుదల చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవినాయక్, జిల్లాఅధ్యక్షుడు కిషన్‌నాయక్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుదవారం మండలకేంద్రంలో వారు విలేకర్లతో మాట్లాడారు. గిరిజన రైతుల భూములను ఫార్మా కంపె నీ పేరుతో బలవంతంగా తీసుకు నేదుకు ప్రయత్నించడమే కాక మళ్లీ అమాయక గిరిజన రైతులపై అక్రమకేసులు పెట్టి అరెస్టు చేయడం సిగ్గు చేటన్నారు. వెంటనే అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తండాలపై దాడులకు పాల్పడుతోందని ఆరోపించారు. వెంటనే ఆ ప్రాంతం నుంచి ఫార్మా కంపెనీ ఏర్పాటును విరమించుకోవాలన్నారు. సమావే శంలో సత్యంనాయక్, మాన్యనాయక్, చిన్ననాయక్, కృష్ణనాయక్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీరం

కోడేరు, నవంబర్ 13 : మండలకేంద్రంలో వివిధ కారణాలతో మృతి చెందిన, అనారోగ్యం బారిన పడి చికిత్స పొంది ఇంటికి వచ్చిన బాధిత కుటుంబాలను బుధవారం మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పరామర్శించారు. కోడేరుకు చెందిన బీఆర్ఎస్ యూత్‌నాయకులు యాపచె ట్టు లాలుతండ్రి బురాన్ గత 15 రోజులకిందట అ నారోగ్యంతో మృతి చెందారు. అలాగే జంపుల శివ క్యా న్సర్ బారిన పడి మృతి చెందారు. అదేవిధంగా కోడేరుకు చెందిన లిటిల్‌సోల్జర్స్ యూత్ సభ్యులు మిద్దె రాంప్రసాద్ కూతురు అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిలోఫర్ చికిత్స పొందగా ఆయా బాధిత కుటుంబాలను పరామర్శించారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎలాంటి ఆపదవచ్చిన ఎల్లవే ళా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయనవెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రఘువర్ధన్‌రెడ్డి, బొట్టు వెంకటస్వామి, శ్రీశైలం ఉన్నారు.

ఈదమ్మతల్లి విగ్రహ ఏర్పాట్ల పరిశీలన

కొల్లాపూర్ రూరల్, నవంబర్ 13 : పట్టణంలో ఈదమ్మతల్లి విగ్రహ పునఃప్రతిష్ఠ ఏర్పాట్లను మాజీఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పరిశీలించారు. ఆలయం శిథిలావస్థలో ఉండడంతో సొంత ఖర్చులతో బీరం ఆలయాన్ని నిర్మిస్తునన్నారు. ఈ సందర్భంగా ఈదమ్మతల్లిని దర్శించుకుని పూజలు చేశారు. కాగా పట్టణంలో పలువురి బాధిత కుటుంబాలను మాజీఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పరామర్శించారు. మున్సిపల్ పరి ధిలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలై చికిత్స పొందుతున్న బాలును, హుసేన్‌లను, అనా రోగ్యంతో మృతి చెందిన లక్ష్మయ్య కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట పట్టణ బీఆర్ఎస్ నాకుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాగునీటి ప్రాజెక్టులకు భూసేకరణ సర్వేను వేగవంతం చేయండి

- అదనపు కలెక్టర్ సీతారామారావు



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సీతారామారావు

నాగర్‌కర్నూల్, నవంబర్ 13 : మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, మార్కెండేయ, అచ్చంపేట ఎత్తి పోతల పథకం సాగునీటి ప్రాజెక్టులకు కావాల్సిన భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సీతారామారావు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని అదనపుకలెక్టర్ ఛాంబర్‌లో నీటి పారుదల, రెవెన్యూ అధికారులతో జిల్లాలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో భాగంగా కల్వకుర్తి, వెల్దండ, వంగూరు, చారకొండ, తాడూరు, తెలకపల్లి మండలాల్లో కొనసాగుతున్న 27వ, 28వ, 29వ, 30వ ప్యాకేజీలో 143 ఎకరాల భూసేకరణ సర్వే పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల అధికారులతో కలిసి సమన్వయంతో పని చేయాలన్నారు. సాగునీటి ప్రాజెక్టుల్లో భూములు కోల్పోతున్న రైతులకు అందాల్సిన నష్టపరిహారాన్ని వెంటనే అందేలా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. సమావే శంలో భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అరుణ, ఎస్ఈ సత్యనారాయణరెడ్డి, ఈఈలు, డీఈలు, ఆర్డీవోలు, తాసీల్దార్లు, కేఎల్ఐ డీటీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా జోనల్‌స్థాయి క్రీడలు

అండర్-19 కబడ్డీ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

అచ్చంపేట (లింగాల), నవంబర్ 13 : స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల క్రీడామైదానంలో జరుగుతున్న 10వ జోనల్‌స్థాయి క్రీడలు బుధవారం మూడో రోజు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఏడోజోన్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 13 సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలకు చెందిన 1105 మంది విద్యార్థులు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, ఫుట్‌బాల్, అథ్లెటిక్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబర్చుతున్నారు. విద్యార్థులకు జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ బాలస్వామి, పీడీ వెంక ట్రేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు క్రీడాప్రాంగణాన్ని చేరుకొని ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అభినందించారు.

అసిస్టెంట్ మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్‌కు అభినందన

అచ్చంపేట రూరల్, నవంబర్ 13 : దళిత సంఘాల ఆధ్వర్యంలో ఏఎంఐ గా ఎన్ని కై న వినిల్ కుమార్‌ను బుధవారం సన్మానించి అభినందనలు తెలిపారు. మండలంలోని సింగారం చెందిన వినిల్ కుమార్ ఇటీవల టీజీపీఎస్సీ నిర్వహించిన పోటీపరీక్షలో అసిస్టెంట్ మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్‌గా నియామకమయ్యారు. తండ్రి బాలయ్య అచ్చంపేట పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ సందర్భంగా గ్రామస్తులు, కుటుంబసభ్యులు అభినందనలు తెలిపారు.

నేడు పీఏసీసీఎస్‌లో విచారణ

తిమ్మాజిపేట, నవంబర్ 13 : మండల కేంద్రంలోని గొరిట పీఏసీసీఎస్‌లో గురువారం విచారణ నిర్వహిస్తున్నారు. నిధుల దుర్వినియోగం నేపథ్యంలో కొంతమంది పంట, దీర్ఘకాలిక రుణాలు తీ సుకున్న వారికి నోటీసులు జారీ చేశారు. తాము రుణాలు చెల్లించినా, బకాయిలు ఇంకా ఉండడంతో రైతులు దీనిని అధికారుల దృష్టికి తేగా, దీనిపై విచారణ నిర్వహించనున్నట్లు పీఏసీసీఎస్ అధికారులు తెలిపారు. రైతులు తమవద్ద ఉన్న రసీదులు తీసుకుని రావాలంటు సూచించారు. ఇదిలా ఉండగా సీఈవో స స్పెండ్ మండలంలో చర్చనీయాంశంగా మారింది. గతనెలలో అధ్యక్షుడిపై పెట్టిన అవిశ్వాసం వెనుక సీఈవో ఉన్నారంటూ అనుమానాలు వ్యక్తం కావడంతో, తీర్మాణానికి మద్దతు తెలిపిన డైరక్టర్లను బుజ్జగించి, సీఈవోను సస్పెన్షన్‌కు తెరతీశారన్న వార్తలు వస్తున్నాయి. విండోలో పెద్దఎత్తున నిధుల దుర్వినియోగం జరిగిందని సోషల్‌మీడియాలో మార్మోగుతుంది. దీనిపై అధికారులు మాత్రం పెదవి విప్పడం లేదు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

నాగర్‌కర్నూల్ రూరల్, నవంబర్ 13 : మండలంలోని గగ్గలపల్లిలో ఐకేపీ అధికారులు, మహిళా సంఘం అధ్య క్షులు, ప్రజాప్రతినిధులు బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. దళారులకు మోసపోకుండా ఐకేపీ కేంద్రాల్లో విక్రయించాలన్నారు. కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు గీత, నగేష్, అబ్దుల్‌జబ్బార్ పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

కుటుంబ సర్వేను తనిఖీ చేసిన కలెక్టర్

కొల్లాపూర్ రూరల్, నవంబర్ 13 : నియోజకవర్గకేంద్రంలో 19 వార్డులో సమగ్రకుటుంబ సర్వేను కలెక్టర్ సంతోష్ అధికారుల పని తీరును పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్యుమరేటర్లను నమోదు చేస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వేలో ఎలాంటి తప్పులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతికుటుంబంలోని ఒక్కో వ్యక్తి సమాచారాన్ని నిర్ణీత కోడ్‌లలో దరఖాస్తులను నమోదు చేయాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవో బన్సీలాల్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసన్, తాసీల్దార్ విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతివార్డులోనూ సమగ్ర కుటుంబ సర్వే

అచ్చంపేట టౌన్, నవంబర్ 13 : సమగ్ర కుటుంబ సర్వేను ప్రతివార్డులో నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమి షనర్ శ్యాంసుందర్ అన్నారు. బుధవారం ఆయన పట్టణంలోని పలు వార్డులలో పరిశీలించి ప్రజలకు వచ్చిన అనుమానాలను నివృత్తి చేశారు.

ప్రారంభమైన సమగ్ర కుటుంబ సర్వే

దోమలపెంట, నవంబర్ 13 : మండలంలోని దోమలపెంటలో బుధవారం సమగ్రకుటుంబ సర్వేను అధికారులు ప్రారంభించారు. గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి సర్వే నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి జయంత్, లత, వాసంతి, శ్రీలత పాల్గొన్నారు.

గ్రూప్-3 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశాం : కలెక్టర్

నాగర్‌కర్నూల్, నవంబర్ 13 : జిల్లాలో నిర్వహించే గ్రూప్-3 పరీ క్షకు అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమి షన్ చైర్మన్ మహేందర్‌రెడ్డి తన కార్యాలయం నుంచి కలెక్టర్లు, పోలీస్ అధికారులతో గ్రూప్-3 పరీక్షల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా నాగర్‌కర్నూల్ నుంచి అదనపు కలెక్టర్లు దేవసహాయం, అదనపు ఎస్పీ రామేశ్వర్, డీఈవో గోవిందరాజులుతో కలిసి కలెక్టర్ సంతోష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 9,478 మంది అభ్యర్థులు పరీ క్షలు రాయనున్నారని, వీరికోసం 33పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి అందులో అన్ని సౌకర్యాలు కల్పించినట్లు వెల్లడించారు. డీడబ్ల్యూడీ అభ్యర్థులకోసం 3కేంద్రాలను కేటాయించడం జరిగిందని వివరించారు. మొత్తం అభ్యర్థుల్లో 4,025 మంది మహి ళలు, 5,453 మంది పురుష అభ్యర్థులు ఉన్నారన్నారు.

బీసీ బాలుర హాస్టల్‌కు కలెక్టర్ ప్రత్యేక నిధులు

- రాష్ట్రఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి

వెల్దండ, నవంబర్ 13 : మండలకేంద్రంలోని బీసీబాలుర వసతి గృహంలో సమస్యల పరిష్కారానికి కలెక్టర్ ప్రత్యేక నిధులు కేటాయించనున్నట్లు రాష్ట్రఫుడ్ కమి షన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన వెల్దండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. నియోజకవర్గంలో బుధవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ బృందం పర్యటించిన సందర్భంగా వచ్చిన పలు సమస్యలు సమీక్షలో కలెక్టర్‌కు సిఫారసు చేయగా గృహంలోడ్రైనేజీపై స్లాబ్ నిర్మాణం, మరుగుదొడ్ల నిర్మాణం, హాస్టల్ భవనం మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అందుకు గాను కలెక్టర్ ప్రత్యేక నిధులు కేటాయించనున్నట్లు తెలిపారు.

నూనెగింజల పంటలను సాగు చేసుకోవాలి

బిజినేపల్లి, నవంబర్ 13 : ప్రతిరైతు యాసంగిలో నూనెగింజల పంటలను సాగు చేసుకుంటే మంచి దిగుబడి వస్తుందని సహ పరి శోధనా సంచాలకుడు వెంకటయ్య అన్నారు. బుధవారం మండలంలోని పాలెంలో ప్రొఫెసర్ జయశంకర్ ప్రాంతీయ వ్యవసాయ పరి శోధనా స్థానంలో వేరు శెగ పంటను పండించే విషయంలో జాగ్రత్తలు, సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేరుశనగలో అధిక దిగుబడికి కావాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు. విత్తనాలు నాటేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్త నుంచి పంట కోతకోసే వరకు అన్ని అంశాలను వివరించారు. కార్యక్రమంలో వాణిశ్రీ, శ్రీధర్, రాంరెడ్డి, స్రవంతి, నళిని ఉన్నారు.

రెండు ఇండ్లలో చోరీ

తాడూరు, నవంబర్ 13 : మండలంలోని గుట్టలపల్లిలో మంగ ళవారం మధ్యాహ్నం రెండు ఇండ్లలో చోరీ జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం..గుట్టలపల్లికి చెందిన శ్రీనుకు చెందిన ఆరుతులాల వెండి, రూ.8వేల, వెంకటయ్య ఇంట్లో 15 తులాల వెండి రెండుఇండ్లల్లో ఎవరూ లేని సమయంలో చోరీ జరిగింది. సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా తాళం పగల గొట్టి ఇంట్లో సామగ్రి చిందరవందరగా పడి ఉండడంతో దొంగతనమైందని బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా ఇదే గ్రామానికి చెందిన శ్రీధర్ ఈ దొంగతనాలకు పాల్పడినట్లు తేల్చినట్లు ఎస్సై గురుస్వామి తెలిపారు.

క్రీడాకారులకు ప్రోత్సాహం

దోమలపెంట, నవంబర్ 13 : మండలంలోని దోమలపెంటలో బుధవారం జెన్‌కో ఉద్యోగి కమలయ్య పైర్ ఆఫీసర్ మల్లికార్జున్, ఎస్ఎఫ్ఎఫ్ ఆర్ఐ సమ క్షులో వాలీబాల్ క్రీడాకారులకు క్రీడాసామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో లవకుమర్, శ్రీకాంత్, తిరుపతి, రాము